- గుండెపోటుతో కోస్ట్ గార్డ్ చీఫ్ మృతి
- నాలుక రంగు బట్టి వ్యాధుల నిర్ధారణ
- అమెరికాలో మళ్లీ కరోనా కలకలం
- రేవంత్ ఇంటివద్ద గురుకుల అభ్యర్థుల ధర్నా
- సర్కార్‌పై ఆర్టీసీ కార్మికుల జంగ్ సైరన్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 19.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 55 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సోమవారం, సూర్యోదయం: 6-00, సూర్యాస్తమయం: 6-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం తిథి: పౌర్ణమి రాత్రి 11-56 వరకు. నక్షత్రం: శ్రవణం ఉదయం 8-10 వరకు, తదుపరి ధనిష్ఠ. వర్జ్యం: పగలు 11-47 నుంచి పగలు 1-13 వరకు. రాహుకాలం: ఉదయం 7-35 నుంచి ఉదయం 9-10 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-16 నుంచి సాయంత్రం 4-06 వరకు. అమృతకాలం: రాత్రి 8-24 నుంచి రాత్రి 9-50 వరకు. శ్రావణ పౌర్ణమి, హయగ్రీవ జయంతి.



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహిస్తున్న రైతులు



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం వజ్జపల్లి తండా గ్రామంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గిరిజనులు

# అమాత్యా.. ఆలకించరా?

## అరకొర మాఫీ.. రైతుకు టోపీ.. మంత్రి శ్రీధర్‌బాబు ఇలాకాలో రైతుకు ధోకా

'నమస్తే' ఫీల్డ్ విజిట్‌లో విస్తుపోయే నిజాలు

- కమాన్‌పూర్ మండలంలో మాఫీ 40 శాతమే
- బ్యాంకుల చుట్టూ అన్నదాతల ప్రదక్షిణలు
- రొంపికుంట పంచాయతీ వద్ద ఆందోళన
- రేవంత్ సర్కారు దగా చేసిందంటూ ఆగ్రహం

కరీంనగర్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ పెద్దపల్లి: పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టున్నది రుణమాఫీపై రేవంత్ సర్కారు వ్యవహారం. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రూ. 2లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆచరణలో మాత్రం విఫలమయ్యారు. పెద్దపల్లి జిల్లాలోని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గంలోని కమాన్‌పూర్ మండలంలో 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయినట్టు 'నమస్తే తెలంగాణ' ఫీల్డ్ విజిట్‌లో తెలిసింది. అరకొరగా లోన్లు చెల్లించి రైతాంగానికి కుచ్చుటోపీ పెట్టినట్టు వెల్లడైంది. మండలంలోని రొంపికుంట, నాగారం, తెనుగుపల్లి, పేరపల్లి, లింగాల గ్రామాలతో పాటు పెద్దపల్లి మండలంలోని సబ్బితం, 3వ పేజీలో



**మాది కాంగ్రెస్.. 40 వేలూ జెయ్యలే**

*నా భర్త ఓదెలు కాంగ్రెస్ కార్యకర్త. పదేండ్ల క్రితం కాలంజేసిండు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో రూ. 40వేలు లోన్ తీసుకున్నా. ఇది మాఫీ అయితదని ఎదురు చూసిన. బ్యాంకోళ్ల దగ్గరికి వెళితే ఏం చెప్పడం లేదు. కలెక్టర్ ఆఫీసులో వినతిపత్రాన్ని ఇచ్చివచ్చిన.*

*-ఆంజమ్మ, రొంపికుంట (పెద్దపల్లి)*



## రుణమాఫీ కానప్పుడు ఎవరు ఏట్లో దూకాలి?

**సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ప్రశ్న**

*రాష్ట్రంలో సంపూర్ణంగా రుణమాఫీ కాలేదని కోదండరెడ్డి, కోదండరాంరెడ్డి, ఆది శ్రీనివాస్ ముగ్గురూ చెప్పారు. వారు చెప్పిందే నేను చెప్పాను. మాఫీ జరిగితే రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్డెందుకు ఎక్కుతారు. సీఎం దిష్టిబొమ్మను ఎందుకు దహనం చేస్తారు? ప్రతి అంశాన్నీ రాజకీయం చేయడం తగదు. ఇప్పుడు చెప్పు ఏట్లో ఎవరు దూకాలి?*

*-హరీశ్‌రావు*

2

# రైతు గోస విను రాహుల్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించండి: కేటీఆర్

- రాష్ట్రంలో 40 శాతం మందికే రుణమాఫీ
- హామీ మేరకు 2 లక్షల రుణం మాఫీ చేయాలి
- రైతులను నిలువునా మోసగిస్తున్న రేవంత్‌రెడ్డి
- రుణమాఫీ పేరిట తెలంగాణలో నయవంచన
- 49 వేల కోట్లని చెప్పి 17 వేల కోట్లతో సరిపెట్టారు
- రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతున్నది
- మాఫీ తీరుపై రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖాస్త్రం

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో లక్షలాది మంది రైతులను దగా చేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భగ్గుమన్నారు. అబద్ధాలు, అభూతకల్పనలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన రేవంత్‌రెడ్డి, ఎనిమిది నెలలుగా ఊరించి మూడు విడతలుగా మోసం చేసిన వైనాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. ఈ 2వ పేజీలో



**అబద్ధాలతో అధికారంలోకి..**

*అబద్ధాలు, అభూతకల్పనలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను నిలువునా మోసం చేశారు. ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఊదరగొట్టి.. ఎనిమిది నెలలుగా ఊరించి మూడు విడతలుగా రైతులను దగా చేశారు.*

*-కేటీఆర్*

## వడ్డీ చెల్లిస్తేనే మాఫీ



- అదనపు రుణం చెల్లించాక.. అర్హత ఉంటే రుణమాఫీ చేస్తాం
- మేం 17,933 కోట్లు మాఫీ చేశాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 10

## అర్హులను పెంచుతారట!



- రైతుల ఆందోళనతో మంత్రి బుజ్జగింపు ప్రకటన
- రుణమాఫీకి మరో 12 వేల కోట్లిస్తామన్న పొంగులేటి
- అర్హులందరికీ వర్తింపజేస్తామని పరకాలలో హామీ
- ఆగ్రహంగా ఉన్న అన్నదాతలను శాంతపరిచేందుకేనా?
- 100% పూర్తయినట్టు ఎలా చెప్పారని విపక్షాల ప్రశ్న 2

## దళిత రైతుకు దగా



- రైతు సమాచార పత్రంలో ఉద్యోగిగా గుర్తింపు
- అసంబద్ధమైన కారణంతో కంగుతిన్న సుమన్
- సర్కారు తప్పిదం..1.92లక్షల మాఫీకి టోపీ
- నిజామాబాద్ జిల్లా రైతుకు చేదు అనుభవం 10

## 2 లక్షలు దాటినోళ్లకు రుణమాఫీ ఎప్పుడు?

- ఊసే ఎత్తని ప్రభుత్వం.. రైతుల్లో అయోమయం
- కుటుంబ రుణం వేర్వేరు బ్యాంకుల్లో ఉంటే ఎలా ?
- 2 లక్షలు దాటినోళ్లు 20 లక్షల మంది రుణ రైతులు
- మాఫీ కావాలంటే.. మళ్లీ అప్పు చేయాల్సిందేనా! 10

# అల్లుడా.. మజాకా?

## ఆయిల్‌పామ్ కంపెనీ హస్తగతానికి మంత్రి అల్లుడు, కొడుకు స్కెచ్



- సాగుకు మూడేండ్లుగా కంపెనీ కోట్ల పెట్టుబడి
- పంట చేతికి రావడంతో మంత్రి బంధువుల కన్ను
- ఫ్రీ యూనిక్ ఇండియా కంపెనీకి బెదిరింపు
- కంపెనీని విక్రయించాలని ఓనర్లపై ఒత్తిడి
- కోట్లలో పెట్టుబడి పెట్టిన ఫ్రీ యూనిక్
- పంట చేతికొచ్చే సమయానికి కబ్జా యత్నం

*ఆయిల్‌పామ్ సాగు కోసం మూడేండ్లుగా రూ.కోట్లు పెట్టుబడి పెట్టారు.. ఇప్పుడిప్పుడే పంట చేతికొస్తున్నది.. ఈ సమయంలో ఆ కంపెనీపై ఓ మంత్రి బంధువుల కన్నుపడింది. ఇంకేముంది..! ఆ కంపెనీని తమకు అమ్మేయాలంటూ సదరు కంపెనీ ప్రతినిధులపై బెదిరింపులకు దిగుతున్నారు. ఆయిల్‌పామ్ సాగులో భాగస్వామ్యమైన ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఓ మంత్రి బంధువుల నుంచి బెదిరింపులు ఎదురవుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.*

హైదరాబాద్, ఆగస్టు 18(నమస్తే తెలంగాణ): ఆయిల్ పాం కంపెనీని తమకు విక్రయించాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. దీనికి మంత్రి కూడా వత్తాసు పలుకుతున్నట్టు తెలిసింది. తన మేనల్లుడు, కొడుకుకు కంపెనీని కట్టబెట్టేందుకు తనవంతుగా ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును పెంచేందుకు గత ప్రభుత్వం జిల్లాలవారీగా కంపెనీలను ఎంపిక చేసింది. ఇందులో ప్రభుత్వరంగ 10వ పేజీలో




*పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల్లో భాగమైన ఉద్దండాపూర్ కాల్వలపై లిఫ్టులు ఏర్పాటుచేసి కొడంగల్, నారాయణపేటకు నీళ్లిచ్చే ప్రతిపాదనలున్నా, గతంలోనే ఉన్నప్పటికీ, వాటిని పక్కన పెట్టి 4,350కోట్ల వ్యయంతో ఈ లిఫ్ట్ చేపడుతుండటంపై సాగునీటిరంగ నిపుణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సొంత ఇమేజ్ కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టు చేపడుతూ వేల కోట్ల నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శిస్తున్నారు. ఈ స్కీమ్ వల్ల రాజీవ్‌భీమా ఆయకట్టుకు ముప్పు ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.*

# కొడంగల్ లిఫ్ట్ 'మేఘా' చేతికే!

- అందుకోసమే టన్నెల్స్ కాదని ప్రెషర్స్ మెయిన్స్
- రూ.4,350 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణం
- ఉద్దండాపూర్‌ను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- సుంకిశాల ఘటనతో మేఘా సంస్థపై విమర్శలు
- బ్లాక్‌లిస్టులో పెట్టాలని డిమాండ్లున్నా అటే మొగ్గు

హైదరాబాద్, ఆగస్టు18 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు మేఘా కంపెనీకే దాదాపు ఖరారైనట్టు ఇరిగేషన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆ కంపెనీకి పనులను అప్పగించేందుకే ప్రాజెక్టులోకి ప్రెషర్ మెయిన్స్‌ను తీసుకొచ్చారని చెప్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా.. మేఘా సంస్థను ఈస్టిండియా కంపెనీతో పోల్చిన రేవంత్‌రెడ్డి సర్కారులో ఇప్పుడు అదే సంస్థకు పనులు దక్కుతుండటం గమనార్హం. ఇటీవల సుంకిశాల ఘటనలో రిటైనింగ్‌వాల్ కూలిన విషయం 8వ పేజీలో



## కౌలు రైతు ఆత్మహత్య

- పంటలు పండక ఆవేదన 11
- అప్పులు తీరక బలవన్మరణం
- హనుమకొండ జిల్లాలో విషాదం



సర్వేల్‌లో వసీం మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య, పిల్లలు

## జీతాల్లేక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్య


- నాలుగేండ్లుగా సూర్యాపేట దవాఖానలో ఉద్యోగం 11
- మూడు నెలలుగా వేతనాల్లేక ఇబ్బందుల్లో కుటుంబం
- మనస్తాపంతో ఆపరేటర్ వసీం అక్తర్ ఖాన్ బలవన్మరణం
- ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లోనే ఉరేసుకొని మృతి
- వసీం ఆత్మహత్యకు బాధ్యులెవరు.. కేటీఆర్ నిలదీత

**వేతనాలివ్వలేం.. ఓపిక పట్టండి!**

- 2008 డీఎస్సీ ఉద్యోగాలపై ప్రభుత్వం నాన్చుడు
- జీతాలివ్వలేక నియమించడం లేదన్న ఓ మంత్రి
- ఆరునెలలైనా అమలుకాని క్యాబినెట్ నిర్ణయం
- 27లోగా పూర్తి చేస్తామని కోర్టుకు విన్నపం 11
- ఆందోళనలో 1,500 మందికి పైగా అభ్యర్థులు

**ట్రైనీ డాక్టర్ హత్యాచారంపై రేపు సుప్రీం విచారణ**

- సుమోటోగా కేసు స్వీకరణ
- ప్రతి 2 గంటలకు నివేదిక ఇవ్వండి: కేంద్రం ఆదేశాలు 7



# సబ్‌కమిటీల పాలన

- ప్రతి నిర్ణయానికి క్యాబినెట్ సబ్ కమిటీలు
- నేరుగా నిర్ణయం తీసుకొనే అంశాలపైనా దాటవేత
- ఒక్కో మంత్రికి నాలుగైదు కమిటీల్లో చోటు
- తికమకపడుతున్న శాఖ, పేషీ అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): ప్రజోపయోగ నిర్ణయాలను వేగంగా తీసుకొని, అమలుచేయాల్సిన రాష్ట్రప్రభుత్వం 'క్యాబినెట్ సబ్ కమిటీ'ల పేరుతో కాలక్షేపం చేస్తున్నది.



కీలకమైన అంశాలపై కమిటీలు వేసి, సంప్రదింపుల పేరుతో నెలలపాటు నెట్టుకొస్తున్నది. నేరుగా నిర్ణయం తీసుకోకుండా నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నది. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇదే తంతు. ఒక్కో మంత్రి నాలుగైదు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. దీంతో ఆయా శాఖల అధికారులు, మంత్రుల పేషీల్లోని అధికారులు ఏ సమావేశం ఎప్పుడు జరుగుతుందో తెలియక తికమకపడుతున్నారు. మంత్రుల వ్యక్తిగత, 8వ పేజీలో

## బీసీలు మందుకు ఆశపడ్తరు

- ఎన్నికల్లో ఓట్లు అమ్ముకుంటరు
- రెడ్లను నమ్ముతున్నరు.. వారి ఓట్లను మందుతో కొనగలరా?
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు
- అయిలయ్య సీఎం పదవికి అర్హుడే
- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

గుండాల, ఆగస్టు 18 : సర్వాయి పాపన్నగౌడ్ గోల్కొండ కోటను జయించడానికి బహుజనులను వెంట బెట్టుకుని వెళ్తే.. బహుజనులు మాత్రం రెడ్లను నమ్ముకుని ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల 10వ పేజీలో



బేర సత్యనారాయణను దవాఖానకు తరలిస్తున్న పోలీసులు

# బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఆత్మహత్యాయత్నం

- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఒత్తిడితో అక్రమ కేసులు పెడుతున్నారని గొంతుకోసుకున్న సత్యనారాయణ
- మంచిర్యాల జిల్లాకేంద్రంలో దారుణం 11